క్లుప్తంగా

'ఉత్కర్ష్ అభియాన్'కు మూడు గ్రామాలు ఎంపిక

అడవిదేవులపల్లి : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ధర్తి ఆబ 'జంజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్' కింద అడవిదేవులపల్లి మండలంలోని మొల్క చర్ల, ఉల్సాయిపాలెం, బాల్నేపల్లి గ్రామాలు ఎంపికయ్యాయి. గురువారం మండలంలోని బాల్నేపల్లి గ్రామ పంచాయతీ వద్ద జిల్లా అభివృద్ధి కార్యాలయం ఏఓ పార్థసారథి, గిరిజన బాలుర వసతి గృహం వార్డెన్ భైర బోయిన లక్ష్మణ్‌లు ఆ పథక కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకం కింద గిరిజన సంక్షేమం సంకల్పం నుంచి సత్వర ఆచరణ దిశగా సరైన వసతులు లేనటువంటి నివాస ప్రాంతాల్లోని గిరిజనులకు రహదారులు, నీళ్లు, ఆరోగ్యం, టెలికాం, విద్యుత్, గృహ నిర్మాణం వంటి కనీస సౌకర్యాల కల్పనే ఉత్కర్ష్ అభియాన్ ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్లు తీరందాసు వెంకటేశ్వర్లు, సతీష్, నరేష్, సోమరాజులతో పాటు మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, అధికారులు తదితరులున్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెద్దవూర : మండలంలోని సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా వెల్మగూడెం సబ్ స్టేషన్ 33–11కేవీ పరిధిలో గ్రామాలకు ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు, పెద్దవూర సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని విద్యుత్ ఏఈ దాసయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అయా గ్రామాల్లోని విద్యుత్ వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని పేర్కొన్నారు.

ఆలగడపలో పశువైద్య శిబిరం

మిర్యాలగూడ : పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఆలగడప గ్రామంలో గురువారం గోపాలమిత్ర పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి డాక్టర్ దుర్గారమాదేవి మాట్లాడుతూ వైద్యశిబిరంలో 62గేదెలకు పలు రకాల వ్యాధులను గుర్తించి వాటికి సంబంధించిన వైద్యాన్ని అందించినట్లు తెలిపారు. అదే విధంగా 40దూడలకు నట్టల నివారణ మందులను తాగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగపాడు పశువైద్యాధికారి డాక్టర్ సీహెచ్./జ్ఞానేశ్వర్‌ప్రసాద్, జేవీఓ జానిపాషా, వెంకటేశ్వర్లు, వీఏ శ్రీకాంత్, గోపాలమిత్ర సూపర్‌వైజర్ శివారెడ్డి, గోపాలమిత్రలు హరికృష్ణ, ప్రభాకర్, దైద శ్రీను, అశోక్, సందీప్, నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

మహిళలకు బ్యాంక్ రుణాలపై అవగాహన



మహిళలకు అవగాహన కల్పిస్తున్న ఏపీఎం

త్రిపురారం : బ్యాంక్‌లు మహిళలకు అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని త్రిపురారం ఏపీఎం అశోక్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని పెద్దదేవులపల్లిలో ఇందిరా మహిళా శక్తి తెలంగాణ తెలంగాణ సంబరాల్లో భాగంగా మహిళా సంఘాల సభ్యులకు పలు ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం అశోక్ కుమార్ మాట్లాడుతూ.. శ్రీ నిధి ఆధ్వర్యంలో ప్రభుత్వం అందించే మహిళ సంక్షేమ పథకాలతో స్వయం ఉపాధి పొంది ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ దేవ్ సింగ్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు, జరిమానా

చింతపల్లి : వాహనాల తనిఖీలో భాగంగా గురువారం చింతపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ముదిగొండ గ్రామానికి చెందిన పొట్ట చెన్నయ్య, ఎర్రభాగ్య తండాకు చెందిన రత్లావత్ రాములు పట్టుబడగా దేవరకొండ స్పెషల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్‌క్లాస్ జడ్జ్ ఒకరోజు జైలు శిక్ష, రూ.2వేల జరిమానా విధించింది. అలాగే నాగార్జునసాగర్ హైదరాబాద్ హైవేపై వాహనాల తనిఖీ చేస్తుండగా 17మంది ప్రయాణికులతో వెళ్తున్న ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు చింతపల్లి ఎస్ఐ యాదయ్య తెలిపారు.

వాటర్ ఫిల్టర్ బహూకరణ



వాటర్ ఫిల్టర్‌ను బహూకరిస్తున్న సుకృత

చందంపేట : స్థానిక జెడ్పీహెచ్ఎస్ విద్యార్థుల సౌకర్యార్థం రూ.25వేల విలువైన వాటర్ ఫిల్టర్‌ను గురువారం హైదరాబాద్‌కు చెందిన గ్రామిణి శ్రీనివాస్, రేవతి దంపతుల కుమార్తె సుకృత బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కె.చందర్, పీఆర్టీయూ చంద్రశేఖర్, పీఆర్టీయూ ప్రధాన కార్యదర్శి పద్మశ్రీ, జోసెఫ్, విజయ్ పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

- జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్
- ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక



మిర్యాలగూడ : విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ బాలాజీనాయక్, ఎస్ఐ



హాలియా : టెస్ట్ పేపర్లు విడుదల చేస్తున్న సీఐ, ఎంఈఓ, ఉపాధ్యాయులు



చింతపల్లి : టెస్ట్ పేపర్లు ఆవిష్కరిస్తున్న మండల విద్యాధికారి, ఉపాధ్యాయులు

మిర్యాలగూడ : విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎంఈఓ బాలునాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని బకల్‌వాడీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టును ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి, గణేష్, జేవీవీ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, రమణారెడ్డి, కోటయ్య, ఉస్మాన్‌అలీ, కోట్య, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనునాయక్, కర్నాటి శ్రీను, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, మక్లా, కస్తూరి ప్రభాకర్, వెంకయ్య, శ్రీను, నాగరాజు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెలికితీసేందుకే..

హాలియా : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు చెకుముకి టాలెంట్ టెస్టులు దోహదపడుతాయని హాలియా సీఐ జనార్దన్ గౌడ్, ఎంఈఓ గుండా కృష్ణమూర్తి అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం హాలియా జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 8, 9,10 తరగతి విద్యార్థులకు చెక్‌ముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా టాలెంట్ టెస్ట్ పేపర్లు విడుదల చేసి మాట్లాడారు. అదే విధంగా జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో తిరుమలగిరి(సాగర్) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో వివిధ పాఠశాలల విద్యార్థులకు చెక్‌ముకి టాలెంట్ టెస్ట్ పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎస్ఐ వీరశేఖర్, ఎంఈఓ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చెక్‌ముకి కన్వీనర్ వంగూరి శ్రీనివాస్, జనవిజ్ఞాన వేదిక బాధ్యులు కత్తి కోటిరెడ్డి, లింగాల సైదులు, అమరయ్య, పాల్గొన్నారు.

పోటీ ప్రపంచంలో రాణించేలా కృషి చేయాలి

మిర్యాలగూడ : ప్రస్తుత ప్రపంచీకరణలో భాగంగా విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే పోటీ ప్రపంచంలో రాణించేలా, సైన్స్‌పై అవగాహన కలిగి ఉండేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ బాలాజీనాయక్, వాడపల్లి ఎస్ఐ హరికృష్ణలు అన్నారు. గురువారం దామరచర్ల మండల కేంద్రంలో జన వి న వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి పరీక్షను నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు వారు బహుమతులు అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి సైదానాయక్, హెచ్ఎం శ్రీనివాస్, మందుల అశోక్‌కుమార్, వెంకటేశ్వర్లు, నాగరాజు, జామ్లా, కాశీయాదవ్, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

చెకుముకి టాలెంట్ టెస్ట్

చింతపల్లి : జన విజ్ఞాన వేదిక చింతపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో చింతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం చెకుముకి టాలెంట్ టెస్ట్ పరీక్ష పత్రాలను చింతపల్లి మండల విద్యాధికారి నీరుడు అంజయ్య ఆవిష్కరించి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి నీరుడు అంజయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సుందరయ్య కృష్ణారెడ్డి, అనంత్ రెడ్డి, నల్లనర్సింహ, కిషన్ లాల్, యాదగిరి, నారాయణ, ఆనంద్ బాబు, వేణు, ఉషారాణి, చందులాల్ అమీర్ అలీ,సైదులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి సైన్స్ ఎంతగానో దోహదం

త్రిపురారం: దేశాభివృద్ధికి సైన్స్ ఎంతగానో దోహదం చేస్తుందని జన విజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు కత్తి కోటిరెడ్డి అన్నారు. గురువారం జిల్లా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిడమనూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, త్రిపురారం మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టును నిర్వహించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమరంలో త్రిపురారం ఎఈఓ రవి నాయక్, ఎస్ఐ వై ప్రసాద్, హెచ్ఎం గౌతమ్, దామోదర్, కట్ల మదుసూదన్, లింగాల సైదులు, కిరణ్ కుయార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వేములపల్లి : మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి చెకుముకి పరీక్షను ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్ ప్రారంభించి మాట్లాడారు. అనంతరం పరీక్షలో ప్రతిభ చాటిన విద్యార్థులకు మెమొంటోలు, బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం రమేష్, కోటయ్య, రామకృష్ణ, కల్పన, హేమ, లక్ష్మీ, పార్వతి, సైదులు పాల్గొన్నారు.

మాడుగులపల్లిలో..

మాడుగులపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన వి/్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి చెకుముకి పరీక్షలను ఎంఈఓ వెంకటమ్మ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో గుడిపాటి కోటయ్య, శ్రీలత, లక్ష్మీ, అనంతరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సురేష్‌కుమార్, వెంకటయ్య, వెంకటరాములు, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

పెద్దవూర : మండల కేంద్రలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చెకుముకి సైన్స్ –2024 సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు పాఠశాలకు చెందిన విద్యార్థులకు సైన్స్‌పై పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మండల విద్యాధికారి తరి రాము ప్రశాంస పత్రాలను అందజేశారు. రమాదేవి, అశోక్, పద్మ, అనీల్, సైదులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు ఎందుకు నిలదీయలేదు

- కాంగ్రెస్ కౌన్సిలర్లను ప్రశ్నించిన మున్సిపల్ ఛైర్మన్ భార్గవ్



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ భార్గవ్

మిర్యాలగూడ టౌన్ : బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు తనను కేవలం మా వార్డుల్లో పనులు, నిధులు అడిగారే తప్ప ఏ అవినీతితో చేశానో ఎందుకు నిలదీయలేదని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ కాంగ్రెస్ కౌన్సిలర్లను ప్రశ్నించారు. గురువారం ఆయన స్థానిక మున్సిపల్ చైర్మన్ ఛాంబర్స్‌లో విలేకరులతో మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్‌గా టీపీఓ, కమిషనర్‌కు మున్సిపాలిటీలో ఎన్ని కట్టడాలు ఉన్నాయి, ఎంత మందికి అనుమతి ఇచ్చారు, ఎంతమందికి నోటీసులు ఇచ్చారు అని మాత్రమే లేఖ ఇచ్చానని, ఏ ఆర్టీఐ కింద కోరలేదని, ఆ లేటరు ఏవిధంగా బయటకు వచ్చిందో ఆ ఇద్దరు అధికారులకు మాత్రమే తెలవాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రమే కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన మాట వాస్తవమేనని, అంతకు ముందు మీరు తన అవినీతి, అక్రమాలను ఎందుకు నిలదీయలేదన్నారు. తన తప్పులు ఉంటే ప్రజలకు తెలియజేయాలని, ప్రస్తుతం పట్టణంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలకు తనకేంటి సంబంధం అన్నారు. ఈనెల 12న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఉండగా ప్రస్తుతం ఇంటింటి సర్వే జరుగుతున్నందున ఈ సమావేశాన్ని 21వ తేదీకి వాయిదా వేయమని ఎమ్మెల్యే చెప్పాడని కమిషనర్ తెలిపినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట కౌన్సిలర్లు మల్గం రమేష్, బంటు రమేష్, ఉదయ్‌భాస్కర్, నాగలక్ష్మి, అమృతం దుర్గా సత్యం, పత్తిపాటి సంజాత నవాబులతో పాటు నాయకులు పాల్గొన్నారు.

విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు

మిర్యాలగూడ అర్బన్ : పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మిర్యాలగూడ డీఎస్పీ కె. రాజశేఖర్‌రాజు తెలిపిన వివరాల ప్రకారం.. మాడుగులపల్లి మండలం తోపుచర్ల గ్రామానికి చెందిన షేక్ ఇర్ఫాన్ అనే వ్యక్తి తన కారును రోడ్డుపై నిలిపి ఉంచి ప్రయాణికులకు, వాహనాదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఆర్టీసీ బస్టాండ్‌లో విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ ఆర్.సుధీర్ ట్రాఫిక్ ఎస్ఐకి సమాచారం అందించారు. దీంతో పోలీస్ సిబ్బందితో కారును ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు తరలించి ఇర్ఫాన్‌కు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేయగా మద్యం సేవించినట్లు నిర్ధారణ అయింది. దీంతో అతడిని వివరాలు అడగగా మద్యం మత్తులో పోలీసులను దుర్భాషలాడుతూ, వారిపై దౌర్జన్యం చేసి వారి విధులకు ఆటంకం కలిగించాడు. దీంతో ట్రాఫిక్ పోలీసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ పేర్కొన్నారు.

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లికి చెందిన మారోజు కుమార్ తప్పతాగి పోలీసు విధులకు ఆటంకం కలిగించేలా డయల్ 100కు పదిహేను సార్లు ఫోన్ చేశాడు. దీంతో అక్కడికి పోలీసులు వెళ్లారు. వెళ్లిన కానిస్టేబుల్ మాజిద్, శేఖర్‌లపై తిడుతూ వారి విధులకు ఆటంకం కలిగించాడు. ఈ మేరకు కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు.

టీఎస్ యూటీఎఫ్ జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



హాలియా : పోస్టర్ ఆవిష్కరిస్తున్న టీఎస్ యూటీఎఫ్ నాయకులు

హాలియా : నార్కెట్‌పల్లిలో ఈనెల 24న నిర్వహించనున్న టీఎస్ యూటీఎఫ్ ఆరో మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాల వెంకటేశ్వర్లు కోరారు. గురువారం హాలియా పట్టణంలో ఆ సంఘం నాయకులతో కలిసి జిల్లా మహాసభల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాసమల్ల రమాదేవి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కరిముల వెంకటరమణారెడ్డి, వెంకన్న, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె సైయ్యద్ మియా, చింతపల్లి రవీందర్, ఉపాధ్యక్షురాలు సునిత, వెంకటరెడ్డి, కోశాధికారి చంద్రయ్య, సీనియర్ నాయకులు వెంకటరావిఎరెడ్డి, ప్రసాద్, ప్రశాంత్, షాబుద్దీన్, అంజయ్య, రవీందర్, శివరాం ఉన్నారు.

అడవిదేవులపల్లి : ఈనెల 24న నార్కట్‌పల్లిలో నిర్వహించే టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఆరో మహాసభ ప్రచార పోస్టర్‌ను అడవిదేవులపల్లి మండల విద్యాధికారి, గేజిటెడ్ హెచ్ఎం వరలక్ష్మి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ అధ్యక్షుడు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి లోక్యా నాయక్, సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాసారావు, ఉమాశంకర్, మునీశ్వరీ, శోభ, వరలక్ష్మి, శ్రీనయ్య, విద్యాచందర్, భారతి, రాజ్యలక్ష్మి, అరుణ, కృష్ణబాబు, కృష్ణవేణి, రేణుక, కేదారేశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు.

గుర్రంపోడు : ఈ నెల 24 నార్కెట్‌పల్లిలో నిర్వహించే టీఎస్ యూటీఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు కోదాటి మధుసూదన్ అన్నారు. గురువారం మండలకేంద్రంలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో జిల్లా మహాసభల పోస్టర్‌ను కాంప్లెక్స్ హెచ్ఎం సంధ్యారాణి, చేపూరు జెడ్పీహెచ్ఎస్ జీహెచ్ఎం మంగ్లా నాయక్‌లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బి.సైదులు, కోశాధికారి సురేష్, విజయనిర్మల, విజయేందర్, శంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర



చల్మారెడ్డిగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీఎం కళావతి

హాలియా : ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని ఏపీఎం కళావతి అన్నారు. ఐకేపీ ఆధ్వర్యంలో గురువారం అనుముల మండలంలోని చల్మారెడ్డిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఐకేపీ మహిళ సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోకుండా ఐకేపీ సెంటర్లలో విక్రయించి ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరను పొందాలన్నారు. సంఘబంధం అధ్యక్షురాలు చింతలచర్ల జీవిత అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సీసీలు. ఏఈఓ, వీఓఏ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

కొండమల్లేపల్లి : డిసెంబర్ 2,3,4 తేదీల్లో మిర్యాలగూడలో నిర్వహించనున్న సీపీఎం నల్లగొండ జిల్లా 21వ మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య కోరారు. గురువారం సీపీఎం కొండమల్లేపల్లి మండల 3వ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. మూడో సారి అధికారంలోకి వచ్చిన మోదీ సర్కార్ ప్రైవేటీకరణ మతోన్మాద విధానాల్ని మరింత ముందుకు తీసుకుపోతుందని విమర్శించారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ, జిల్లా కమిటి సభ్యులు కంబాలపల్లి ఆనంద్, మండల కార్యదర్శి రమావత్ లక్ష్మణ్‌నాయక్, సుజాత, శ్రీనివాసులు, సత్యనారాయణచారి, వెంకటయ్య, యాదగిరి, పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులతో మర్యాదగా నడుచుకోవాలి

- మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు



మాడుగులపల్లి : పోలీసులకు సూచనలు ఇస్తున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

వేములపల్లి(మాడుగులపల్లి) : పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో పోలీసులు మర్యాదపూర్వకంగా నడుచుకోని ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉంటూ బాధితులకు సత్వర న్యాయం చేసేలా కృషిచేయాలని డీఎస్పీ రాజశేఖర్ రాజు అన్నారు. గురువారం మాడుగులపల్లి పోలీస్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా సందర్శించి స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి మాట్లాడారు. పోలీసులు ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి న్యాయం చేయాలన్నారు. సైబర్ నేరాలు, డయల్ 100పై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. మండలంలో పెట్రోలింగ్ చేస్తూ నేరాల అదుపునకు కృషి చేయాలన్నారు. గంజాయి, ఇసుక అక్రమ రవాణా, పీడీఎస్ బియ్యం రవాణా వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట రూరల్ సీఐ వీరబాబు, ఎస్ఐ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి రోడ్లపై తిరిగితే కఠిన చర్యలు



యువకులకు కౌన్సెలింగ్ ఇస్తున్న పోలీసులు

మిర్యాలగూడ అర్బన్ : ఎలాంటి కారణం లేకుండా బైక్‌లపై అర్ధరాత్రి చక్కర్లు కొడుతున్న వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆరేషన్ చబుత్ర పేరుతో ప్రత్యేక తనిఖీలు చేపట్టిన పోలీసులు యువకులకు చెమటలు పట్టిస్తున్నారు. బుధవారం అర్ధరాత్రి పట్టణంలోని వన్‌టౌన్, టూటౌన్ పోలీస స్టేషన్ల పరిధిలో ఎలాంటి పని లేకుండా రోడ్లపై తిరుగుతున్న ద్విచక్రవాహనాదారులను తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని 26 బైక్‌లను సీజ్ చేసి పోలీస స్టేషన్‌కు తరలించారు. 32మంది యువకులను పోలీస్ స్టేషన్‌కు తరలించి వారి వివరాలు సేకరించారు. అనంతరం వారికి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించారు. అత్యవసరమైతే తప్ప అర్ధరాత్రి అనసవరంగా రోడ్లపై తిరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్, టూ టౌన్ సీఐలు కరుణాకర్, నాగార్జున, ఎస్ఐ లు రాంబాబు, సుధీర్‌కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారులను కొడితే చర్యలు తప్పవు



త్రిపురారం అల్ఫా పాఠశాలలో విచారణ చేస్తున్న తహసీల్దార్ ప్రమీలా, ఎస్ఐ వై ప్రసాద్

త్రిపురారం : పాఠశాలలో చిన్నారులను కొడితే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ గాజుల ప్రమీల హెచ్చరించారు. ఈ నెల 13న త్రిపురారం మండల కేంద్రంలో విద్యానగర్ కాలనీలో ని ఆల్ఫా ఉన్నత పాఠశాలలో టీచర్లు యుకేజీ, 1వ తరగతి చదువుతున్న చిన్నారులను దద్దులు వచ్చే విధంగా కొట్టి, 30 నుంచి 40 గుంజీలు తీయించడంతో విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. దీంతో తల్లిదండ్రులు ఎంఈఓ రవి నాయక్ ఫిర్యాదు చేశారు. చిన్నారులను టీచర్లు కొట్టిందే వాస్తవమేనని ఎంఈఓ రవి నాయక్ జిల్లా అధికారులు రిపోర్ట్ చేశారు. ఈ క్రమంలో పలు విద్యార్థి సంఘాలు ఆల్ఫా ఉన్నత పాఠశాలపై చర్యలు తీసుకోరాఉ. దీంతో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ త్రిపురారంలోని ఆల్ఫా పాఠశాలలో విచారణ చేసి జిల్లా అధికారులకు నివేదించాలని త్రిపురారం తహసీల్దార్ గాజుల ప్రమీలాను ఆదేశించారు. దీంతో గురువారం త్రిపురారం తహసీల్దార్ గాజుల ప్రమీలా ఎస్ఐ వై ప్రసాద్‌తో కలిసి అల్ఫా పాఠశాల ప్రిన్సిపాల్ సమక్ష్యంలో విద్యార్థులతో ముచ్చటించి పాఠశాలపై వచ్చిన ఫిర్యాదు ఆధారంగా విచారణ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ప్రమీలా విలేరులతో మాట్లాడుతూ.. సబ్ కలెక్టర్ ఆదేశానుసారం ఆల్ఫా పాఠశాల యాజామాన్యం, విద్యార్థులను విచారించినట్లు తెలిపారు. ఈ పాఠశాలపై వచ్చిన ఫిర్యాదుల మేరకు నివేదికను జిల్లా అధికారులకు పంపించనున్నట్లు తెలిపారు. ప్రవేటు పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్వహరించాలని, విద్యార్థులపై జాగ్రత్తలు పాటించాలని సూచించారు.విద్యను మానవీయ కోణంలో అందించాలని పేర్కొన్నారు.

మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలి



మిర్యాలగూడ టౌన్ : జెండా ఆవిష్కరిస్తున్న ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి సైదులు

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ మత్స్యశాఖకు రూ. 3వేల కోట్లు కేటాయించడంతో పాటు వివిధ సంక్షేమ పథకాల ద్వారా మత్స్యకారుల కుటుంబాలన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కోల సైదులు అన్నారు. గురువారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, ముదిరాజ్ మహాసభ అవిర్భావ దినోత్సవం సందర్భంగా 'పల్లె పల్లెకు ముదిరాజ్ జెండా..ముదిరాజ్ గుండెల్లో చైతన్య జెండా' అనే నినాదంతో జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బంటు సైదులు, జయరాజు, బంటు దుర్గయ్య, బంటు లింగయ్య, కోల నాగరాజు, నల్లమేకల వెంకయ్య, బంటు రమేష్, సూదులు, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, సింగు రాంబాబులతో పాటు పలువురు సంఘం నాయకులు తదితరులున్నారు.

ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

హాలియా : రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అభయ హస్తం కింద ముదిరాజ్‌లకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిడిగం నాగయ్య అన్నారు. గురువారం ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని హాలియా పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముది రాజ్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు దుర్గారావు, నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మంగయ్య, లక్ష్మినారాయణ, ప్రణవ్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

త్రిపురారం : మలి దశ ఉద్యమకారుడు చల్లభట్ల వెంకట్రాం రెడ్డి ఇటీవల అనారోగ్యం కారణంతో తీవ్ర అస్వస్థతకు గురై చికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్నాడు. దీంతో వెంకట్రాం రెడ్డి ఎస్ఆర్ఐ స్నేహితుడు మజ్జిగపు జానకి రాంరెడ్డి రూ. 25వేలను ఆర్థికసాయంగా అందించారు. గురువారం కలిసి పదో తరగతి చదువుకున్న తోటి మిత్రులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, అనుముల వెంకట్ రెడ్డి, పులిజాల విష్ణు కుమార్‌లు రూ. 25వేలు వెంకట్రాం ఇంటికి వెళ్లి అందజేశారు.

భవిత కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పెద్దవూర : మండల కేంద్రంలోని భవిత కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి తరి రాము అన్నారు. గురువారం భవిత కేంద్రంలో ఫిజియోతెరపీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన చిన్న పిల్లలు, తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఫిజియోతెరపిస్ట్ డాక్టర్ మధు, ఐఈఆర్‌పీ రమేష్, శ్రీను, కవిత తదితరులు పాలొన్నారు.

కౌన్సిల్ సమావేశం బహిష్కరించడం సరికాదు

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలో ప్రజల ఇబ్బందులపై సమస్యలు తెలియజేయకుండా అధికార పార్టీకి చెందిన కాంగ్రెస్ కౌన్సిలర్లు తరుచూ కౌన్సిల్‌ను బహిష్కరించడం సరైంది కాదని బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్ చిలుకూరి రమాదేవిశ్యాం అన్నారు. గురువారం ఆమె మున్సిపాలిటీలో విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే అయినా, కాంగ్రెస్ పార్టీ అయినా పదవిలో ఉన్నంత సేపు ప్రజా సమస్యలతో పాటు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని సారించాలని కోరారు.

23న చలో నల్లగొండ

కొండమల్లేపల్లి : నల్లగొండ జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించనున్న మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ బోడ సునీల్ మాదిగ కోరారు. ఎస్సీ వర్గీకరణకు అడ్డుపడుతున్న వ్యతిరేక శక్తులకు ఈ సభతో బుద్ధి చెప్పాలన్నారు. మండల నాయకుడు తిరుపతి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి వెంకట రమణమాదిగ, ఆదిరాల రమేష్, విజయ్, అందుగుల సైదులు, ముదిగొండ నరేందర్, క్రాంతి కుమార్, అందుగుల గుణ, ప్రసాద్, చంటి పాల్గొన్నారు.

నేడు గూడూరులో అయ్యప్ప మహాపడి పూజ

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలోని సీతారామాంజనేయస్వామి దేవస్థానంలో గురువారం శివుడికి అభిషేకాలతో పాటు అయ్యప్ప మహాపడి పూజ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

గుర్రంపోడు : పేద విద్యార్థులు చదివే ప్రభుత్వ పాఠశాలలకు కస్తూరి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని మండల విద్యాధికారి నోముల యాదగిరి అన్నారు. గురువారం మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు డిక్షనరీలు, గ్రామర్ పుస్తకాలు, నోటు పుస్తకాలు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ చరణ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ అధ్యక్ష కార్యదర్శులు ఎండీ గౌస్‌మొయినుద్దీన్, వద్దిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ల

సంక్షేమ పథకాలపై కళాజాత

మిర్యాలగూడ టౌన్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సందర్భంగా సాధించిన అభివృద్ధి, విజయాలు, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై గురువారం తెలంగాణ సాంస్కృతిక సారథి నల్లగొండ జిల్లా కళాబృందం ఆధ్వర్యంలో కళాజాతను నిర్వహించారు. పట్టణంలోని ప్రకాశ్‌నగర్, మిర్యాలగూడ మండలంలోని యాద్గార్‌పల్లి, ఆలగడప గ్రామాల్లో ఈ కళా జాత నిర్వహించారు. కళా బృందం టీం లీడర్ బచ్చలకూరి శ్రీనివాస్ కళాకారులు రేగూరి వీర ప్రతాప్, బండెల మల్లిక మోగుదాల సైదమ్మ తదితరులున్నారు.

పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం : గర్భిణులు, బాలింతలు అంగన్ వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అంగన్ వాడీ టీచర్ శైలజ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు.

అదనపు కలెక్టర్‌కు వినతి

చందంపేట : మండలంలోని లావుని పట్టాలు పొంది ఉన్న రైతులకు బ్యాంకులలో రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సర్పంచ్‌ల ఫోరం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు జర్పుల లోక్యానాయక్ గురువారం అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. లావుని పట్టా ఉండి ధరణిలో వివరాలు ఉన్నప్పటికీ బ్యాంకులలో రుణాలు మంజూరు చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ఆయన వెంట బాలవర్ధిరాజు, రాంకోటి, గోపాల్ తదితరులున్నారు.

పరిమితికి మించి ఎక్కించొద్దు

కొండమల్లేపల్లి : పరిమితికి మించి ఆటోల్లో ప్రయాణికులను ఎక్కించొద్దని ఎస్ఐ రామ్మూర్తి డ్రైవర్లకు సూచించారు. గురువారం మండలంలోని పెండ్లిపాకల నుంచి చింతపల్లి వైపు ఆటోలో పరిమితికి మించి 20 మంది వెళ్తున్న ఆటోను సీజ్ చేసి డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు. పరిమితి దాటి ఎక్కిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పక్కాగా వివరాలు నమోదు చేయాలి

చందంపేట : సమగ్ర ఇంటింటి సర్వే ద్వారా సేకరించిన వివరాలను డేటా ఎంట్రీని పకడ్బందీగా చేపట్టాలని చందంపేట తహసీల్దార్ శ్రీనివాస్ సూచించారు. గురువారం రైతువేదిక కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లకు నిర్వహించిన శిక్షణలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయన వెంట ఎంపీడీఓ లక్ష్మీ, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

బాధితుడికి ఎమ్మెల్యే పరామర్శ

చందంపేట : మండలంలోని పాత తెల్దేవర్‌పల్లి గ్రామానికి చెందిన శవ్వ మల్లికార్జున్ ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ గురువారం ఆస్పత్రికి వెళ్లి మల్లికార్జున్‌ను పరామర్శించి ఆరోగ్య బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు తదితరులున్నారు.